



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 254 | ఏప్రిల్ 2 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-







# పరవాడలో ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలు -అధికారుల నిర్లక్ష్యంపై పౌరుడి ఫిర్యాదు!?

ప్రభుత్వములో కబ్జాకు ముందు స్థాయిలో రెవెన్యూ అడ్డా గా మారింది!?.....

ఆపేవాడు ఎవరు చర్యలు తీసుకునేది ఎవరు అందరూ ప్రభుత్వ అధికారులు దొంగలే!?....

బ్రోకర్ తో చేతులు కలిపి నీకెంత నాకెంత అంటూ వాటాలు

మన దునియా,విశాఖ ఉమ్మడి జిల్లా:ఏప్రిల్ 01

అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం పరిధిలోని పరవాడ గ్రామంలో ప్రభుత్వ బంజరు/పోరంబోకు భూమిపై అక్రమ ఆక్రమణలు కొనసాగుతున్నాయని, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక పౌరుడు యెన్నేటి నూకా శంకరరావు ఆరోపించారు.పరవాడ పోలీస్ స్టేషన్ పరిగణంలో ఉన్న సర్వేనెంబర్ 4-1జలో సుమారు 1.62 సెంట్ల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి, అనుమతులు లేకుండా కమర్షియల్ షాపులు మరియు ఇతర నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే పరవాడ రెవెన్యూ కార్యాలయం వారికి జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వ్రాతపూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ, అలాగే సంబంధిత ఎమ్మార్వో మరియు సీసీఎల్

## బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు: కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి



కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్‌ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు.కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు

## కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయండి: అశ్వినీ వైష్ణవ్‌కు కేటీఆర్ లేఖ

కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ రాశారు. కేటీఆర్ రాసిన లేఖను బీఆర్ఎస్ ఎంపీల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రికి అందించింది. ఈ విజ్ఞప్తికి



## తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోంలోని దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. పలువురు కార్మికులు మోదీతో సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. మోదీ రాక నేపథ్యంలో గిరిజన కార్మికులు సంప్రదాయ నృత్యంతో ఆయనకు స్వాగతం పలికారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు తమతో టచ్‌లో ఉన్నారని, సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు ప్రకటిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, అసెంబ్లీలో సమయం అంతా అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం తిట్లు, విమర్శలు చేసుకోవడానికే సరిపోయిందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను శ్రీరాముడిని, కేసీఆర్ రావణుడు అని చెబుతున్నారని,



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు: కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాంకును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావడానికి అవకాశమే లేదని అన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయేనని అన్నారు.

## తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభలో రాహుల్ గాంధీపై విమర్శలు

అసోం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసోంలో బీజేపీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు. అసోం మాజీ సీఎం శర్బానంద సోనోవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. అసోంలో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

(మొదటి పేజీ తరువాయి)



కానీ శకుని ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. తాను బర్బరీకుడిని అని ముఖ్యమంత్రి చెప్పుకుంటుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో మావోయిస్టులు కూడా తమ పార్టీలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారిది, తమది ఒకే అజెండా అని తెలిపారు. పార్టీ ఆవిర్భావానికి ముందు ఉమాభారతి సహా ఇతర పెద్దలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని కవిత తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాటం చేస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోల పేరుతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 40 లక్షల కుటుంబాలలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రభుత్వం మాత్రం వారికి న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమం పెట్టుకుందని ఆరోపించారు. 15 లక్షల రేషన్ కార్డులు తీసివేయాలని చూస్తోందని మండిపడ్డారు.


## కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయండి: అశ్వినీ వైష్ణవ్‌కు కేటీఆర్ లేఖ


(మొదటి పేజీ తరువాయి)


కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు బీఆర్ఎస్ ఎంపీలు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై పనిభారం విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ ట్రాక్ పరిధి 2,755 కిలోమీటర్లుగా ఉందని, మున్ముందు వాడి–రాయచూర్, విష్ణుపురం–బీబీనగర్ డబ్లింగ్ పనులు పూర్తయితే ఈ ట్రాక్ పరిధి 3,150 కిలోమీటర్లకు చేరుకుంటుందని తెలిపారు. భారతీయ రైల్వేల పరిపాలనా ప్రమాణాల ప్రకారం ఒక డివిజన్‌కు ఉండాల్సిన పరిమితి కంటే ఇది ఎక్కువ అన్నారు. ఎక్కువ కిలోమీటర్లు, పనిభారం కారణంగా సికింద్రాబాద్ డివిజన్ నిర్వహణ క్లిష్టంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. కాజీపేట కేంద్రంగా డివిజన్‌ను ఏర్పాటు చేస్తే పరిపాలనా సులువు అవుతుందని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, కార్యకలాపాల రీత్యా కాజీపేట డివిజన్ అత్యవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు.




# పరవాడలో ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలు -అధికారుల నిర్లక్ష్యంపై పౌరుడి ఫిర్యాదు!?









అధికారులకు వివరాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ ఆక్రమణల వల్ల ప్రభుత్వ ఆస్తి దుర్వినియోగం జరుగుతోందని, ప్రజల సాధారణ హక్కులు భంగం పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలు జరగడం వల్ల స్థానిక అభివృద్ధికి కూడా ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఇది రాష్ట్ర భూ పరిపాలన మరియు రెవెన్యూ చట్టాలకు విరుద్ధమని, ప్రభుత్వ ఆస్తిని రక్షించాల్సిన అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నదని విమర్శించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులపై స్వతంత్ర విచారణ జరిపి, ప్రభుత్వ భూమిని ఆక్రమణ నుండి విముక్తం చేయాలని, అక్రమ నిర్మాణాలపై




చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను చేసిన పూర్వ ఫిర్యాదుల ప్రతులు మరియు ఇతర ఆధారాలు అవసరమైతే సమర్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు శంకరరావు తెలిపారు. అధికారుల తక్షణ జోక్యంతో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం... కానీ!: పొన్నం ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదించడాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని, వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి కీలక ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను



విస్మరించడం సరైనది కాదని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం: ట్రంప్

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ కొత్త నాయకత్వం తమతో కాల్పుల విరమణ కోరిందని వెల్లడించారు. అయితే, తాము అందుకు అంగీకరించాలంటే కీలకమైన హర్మూజ్ సముద్ర మార్గంపై తమ షరతులకు ఒప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. అంతవరకు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత పాలకుడితో పోల్చితే ఇరాన్ నూతన పాలకుడు (సుప్రీం లీడర్) కొంచెం నయం అనిపిస్తున్నాడు. అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయి. ఇప్పుడతను అమెరికాతో కాల్పుల విరమణ కోరారు!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని స్వేచ్ఛగా, సురక్షితంగా తెరిచి ఉంచినప్పుడు మాత్రమే కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ప్రపంచ ఇంధన రవాణాలో హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది కావడంతో కాల్పుల విరమణకు ట్రంప్ ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారు. ఈ షరతులను నెరవేర్చే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలను మరింత తీవ్రతరం చేస్తామని ట్రంప్ తన పోస్ట్‌లో హెచ్చరించారు. "మాటవినకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తాం లేదా వారు చెప్పినట్లుగా మళ్లీ రాతియుగానికి పంపిస్తాం!" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా విలేకరులతో మాట్లాడుతూ, ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు, ఒత్తిడిని కొనసాగించేందుకు తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణాను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । గురువారం । 2 । 2026


# పార్లమెంటు ముందుకు అమరావతి చట్టబద్ధత బిల్లు

**మన దునియా,అమరావతి:ఏప్రిల్ 01**

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు బుధవారం మధ్యాహ్నం 1గంటలకు పార్లమెంటు ముందుకు రానుంది 2024 జూన్ రెండు నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టం 2014 లోని సెక్షన్ 5(2) కి సవరణ చేస్తూ.. కేంద్ర హోంశాఖ రూపొందించిన బిల్లును ఆ శాఖ సహాయక మంత్రి నిత్యనంద రాయ్, లోక సభలో ప్రవేశపెట్టనున్నా రు. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని. ఆ తర్వాత తెలంగాణకు హైదరాబాద్ రాజధానిగా కొనసాగుతుంది. మరి... ఆంధ్రప్రదేశ్ మాటేమిటి?' అనే ప్రశ్నకు... 'అమరావ తి' అనే సమాధానం పార్లమెంటు వేదికగా వినిపించనుంది. 2024 జూన్ 2వ తేదీ నుంచే ఏపీ రాజధానిగా అమరావతిని గుర్తించేలా... ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ సవరణ) బిల్లు - 2026ను బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంగళవారం రూపొందించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో ఈ బిల్లును చేర్చింది. బుధవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా లేదా హోంశాఖ సహా య మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును ప్రవేశపె డతారు. బుధవారమే లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందే అవకాశముంది. ఆ తర్వాత... గురువారం రాజ్యసభలోనూ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొం దుతారు. ఆపై... రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తూ నోటిఫికేషన్ వెలువడనుంది..వైసీపీ అధికారంలోకి రాగానే అమరావతిని



అటకెక్కించి, మూడు ముక్కలాటకు తెరలేపిన సంగతి తెలిసిందే. దీంతో... కూటమి ప్రభుత్వం అమరావతికి పార్లమెంటు ద్వారా చట్ట బద్ధమైన రక్షణ, స్పష్టత కల్పించాలని భావించింది. దీనిపై అనేక ఉత్తర ప్రత్యు త్తరాలు నడిచాయి. అసెం బ్లీ తీర్మానం ఆధారంగా పార్లమెంటులో చట్టం చేస్తే... అది మరింత బలంగా ఉంటుందని కేంద్రం సూచించడంతో శనివారం మార్చి 28న అసెంబ్లీ ప్రత్యేకంగా సమా వేశమైంది. అమరావతిపై తీర్మానాన్ని ఆమోదించిం ది. అప్పటికప్పుడు కేంద్రా నికి పంపింది. ఆ మేరకు... బుధవారం ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ సవర ణ బిల్లు ప్రవేశపెట్ట నున్న ట్లు కేంద్రం వెల్లడించింది.

# అక్రమ సంబంధం కోసం అమానుషం... భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 01**


హైదరాబాద్ నగరంలోని మూసాపేట పరిసర ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి కట్టుకున్న భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులను హత్య చేసి, అనంతరం ఆ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించిన దారుణ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ స్రవంతి--ప్రవీణ్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. బోడ ప్రవీణ్, అదే తండాకు చెందిన బానోతు బద్రి--బిఖ్యా దంపతుల రెండో కుమార్తె స్రవంతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు వారి దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా ప్రవీణ్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో ఆ మహిళను రెండో వివాహం చేసుకున్న ప్రవీణ్, భార్యతో తరచూ గొడవలు పడుతూ దూరంగా ఉండేవాడు. కుటుంబ పెద్దలు పలుమార్లు పంచాయతీ నిర్వహించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేట ప్రాంతంలో మరోసారి పంచాయతీ జరగగా, ఇకముందు ఎలాంటి సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత తనదేనని ఒప్పుకొని, బాండ్ పేపర్ రాసి భార్యను తనతో తీసుకెళ్లాడు.అయితే ఇదంతా ముందే పథకం ప్రకారమే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌కు వెళ్లిన అనంతరం, మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి, బిర్యానీలో విషం కలిపి ఇద్దరు కుమారులతో పాటు భార్యను హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం వారిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# డిగ్రీ, విద్యార్థులకి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 01**

ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయుల అటెండెన్స్ కోసం.. ఫేషియ ల్ రికగ్నిషన్ సిస్టమ్ విధానాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులకు కూడా ఇదే పద్ధతి అమలు చేయనున్నారు. విద్యార్థు లతో పాటు లెక్చరర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది హాజరు కోసం ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇకపై ఇప్పటివరకు అమ ల్లో ఉన్న బయోమెట్రిక్ విధానానికి స్వస్తి పలకనున్నారు. విద్యాశాఖ రూపొందించిన అటెండెన్స్ యాప్‌లో రిజిస్టర్ చేసి, దాని ద్వారా మాత్రమే హాజరు నమోదు చేయా లని తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 1, బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీల్లో విద్యార్థుల అటెండెన్స్ కోసం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ అధికా రికంగా అమలు కానుంది. తెలంగాణ వ్యాప్తంగా 149 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి మొత్తం సుమారు లక్షన్నర మంది విద్యార్థులు డిగ్రీ చదువుతున్నారు. ఈ క్రమంలో విద్యార్థులతో పాటు లెక్చరర్లు, ఇతర సిబ్బంది ఫేస్ స్కాన్ ద్వారా హాజరు వేసుకో వాల్సిందేనని అధికారులు చెబుతున్నారు.కొన్నాళ్లుగా కాలేజీల్లో విద్యార్థుల అటెండెన్స్ కోసం బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. అయితే కొన్ని సార్లు వేలిముద్రలు సరిగ్గా పడకపోవడం, మెషిన్ల వద్ద రద్దీ, టెక్నికల్ లోపాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ సమస్యలకు చెక్ పెడుతూ ఫేషియల్ రికగ్నిషన్ వైపు అధికారులు దృష్టి సారించారు. ఈ కొత్త పద్ధతిలో విద్యార్థులు, సిబ్బంది తమ స్మార్ట్ ఫోన్ ద్వారా యాప్ లో ముఖాన్ని స్కాన్ చేస్తే హాజరు నమోదు అవుతుంది, ఈ విధానం వల్ల ఇకపై విద్యార్థులకు మంజూరు చేసే స్కాలర్ షిఫ్ లు ఫీజు రియంబ ర్స్మెంట్ సర్కార్ నిధుల దుర్వినియోగాన్ని నివారిం చవచ్చునని అధికారులు చెబుతున్నారు.



# నేటి నుంచి లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ బియ్యం!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 01**



తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీకి ఈరోజు బుధవారం శ్రీకారం చుట్టనున్నారు. వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యం పంపిణీ చేయ నున్నట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. బుధవారం నుంచి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నది. ఇందుకు సంబంధించి అవసరమైన బియ్యం స్టాక్‌ను రేషన్‌షాపులకు అలాట్ చేసినట్టు వెల్లడించింది. రాష్ట్రంలో 1.05 కోట్ల రేషన్‌కార్డులు ఉండగా, 3.39 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించింది. వీరికి పంపిణీ కోసం ప్రతినెలా సుమారు 2లక్షల టన్నుల బియ్యం అవసరమవుతా యని, దీంతో మూడు నెలలకు 6లక్షల టన్నుల సన్న బియ్యాన్ని అందు బాటులో ఉంచినట్టు పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పంపిణీ చేస్తున్నట్టు తెలిపింది. కాగా, ప్రస్తుతం గోదా ముల్లో బియ్యం నిండుగా ఉండటం, రాబోయే సీజన్లకు సంబంధించి ధాన్యాన్ని నిల్వ చేసే పరిస్థితి లేకపోవడంతో గోదాములను ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో కేంద్రం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

# నేటి నుండి టోల్ ప్లాజాల వద్ద క్యాష్ లెస్ పేమెంట్స్!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 01**



దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక సమాచారం అందించింది, ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతుంది. దీంతో కొన్ని కొత్త నియమాలు అమల్లోకి వస్తాయని ప్రకటించింది, ఈక్రమంలోనే ఏప్రిల్ 1న వాహనదారులకు కీలక అలర్ట్ జారీ చేశారు. నేషనల్ హైవేల మీద ప్రయాణించేవారికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 1 నుంచి అంటే ఈరోజు నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేశారు. దీని గురించి జాతీయ రహదారుల సంస్థ గత నెలలోనే ప్రకటించింది. ఆ ప్రకారం.. ఏప్రిల్ 1 నుంచి నేషనల్ హైవేల మీద ప్రయాణించే వాహనదా రులు.. ఇకపై టోల్ ఫీజులను ఫాస్టాగ్, లేదా యూపీఐ వంటి డిజిటల్ పద్ధతుల్లో మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈమేరకు మంగళవారం అర్ధరాత్రి నుంచి దేశంలోని అన్ని నేషనల్ హైవేలు, ఎక్స్‌ప్రెస్ రహదారులపై ఈ కొత్త నిబంధన అమల్లోకి వచ్చింది.మిగతా సమయాల్లో ఎలా ఉన్నా పండగ సమయాల్లో టోల్ ప్లాజాల వద్ద టోల్ ఫీజు చెల్లింపులో ఆలస్యం కారణంగా కిలోమీటర్ల మేర రోడ్డు మీద బారులు తీరి ఉంటాయి. ఈక్రమంలో వాహనాల రద్దీని తగ్గించి.. ప్రయాణ సమయాన్ని ఆదా చేయాలనే లక్ష్యంతో నగదు రహిత విధానాన్ని అమలు చేస్తున్నారు. సు మారు 98 శాతం నేషనల్ హైవే టోల్ ప్లాజాల్లో ఇప్ప టికే టోల్ చెల్లింపులు ఫాస్టాగ్ ద్వారానే జరుగుతున్నాయి. అయితే దీన్ని పూర్తి స్థాయి లో డిజిటల్‌కు మార్చాలనే ఉద్దేశంతో ఎన్‌హెచ్‌ఏఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల.. టోల్ వసూళ్లలో పారదర్శకతను పెంచడం మాత్రమే కాక.. వాహనాలు టోల్ గేట్ల వద్ద ఎక్కువ సేపు నిరీక్షించ కుండా త్వరగా వెళ్లేందుకు దోహదం పడుతుంది.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**మన దునియా,వరంగల్ జిల్లా, ఏప్రిల్ 01**

పేదల జీవితాల్లో వెలుగులు నింపడం, సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.బుధవారం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో మైనాల శ్రావణ్ కుమార్ నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, లబ్ధిదారులను శాలువాతో సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పేదల కళ్లలో ఆనందం నింపడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి మరియు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఏప్రిల్ 1 నుంచి అంగన్వాడీలకు ఒంటిపూట

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 01



ఏప్రిల్ 1 నుంచి అంగన్వాడీలకు ఒంటిపూట తెలంగాణ : రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలను ఏప్రిల్ 1 నుంచి ఒంటి పూట నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ కేంద్రాలు పనిచేయాలని పేర్కొంది. ఏప్రిల్ 30 వరకు ఒంటి పూట నిర్వహించాలని తెలిపింది. మే 1 నుంచి 31 వరకు పిల్లలతోపాటు టీచర్లు, హెల్పర్లకు సెలవులు ఉంటాయి. అయితే సెలవుల సమయంలో పిల్లలకు సరకులను ఇంటి వద్దే పంపిణీ చేయాలి. ప్రీ-స్కూల్‌లో చిన్నారుల నమోదు చేపట్టాలని అధికారులు సూచించారు.

## ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

మన దునియా కుక్కునూరు ఏప్రిల్. 01



ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటన బుధవారం కుక్కునూరులోని పెట్రోల్ బంక్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు.. ఏలూరు జిల్లా కుక్కునూరు మండల పరిధిలోని కివ్వాక గ్రామానికి చెందిన మడివి రాజులు ఎక్సెల్ మోపిడ్లో పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంకు వెళ్తుండగా, కుక్కునూరు గ్రామానికి చెందిన వ్యక్తి స్పోర్ట్స్ బైక్ పై పెట్రోల్ బంక్ వైపు నుండి నుండి ఇంటికి వస్తుండగా పెట్రోల్ బంకు సమీపంలోకి రాగానే రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. దీంతో రాజులు కాలు విరగడంతోపాటుగా తలకు తీవ్ర గాయాలయ్యాయి, చెవిలోంచి రక్తం రావడం గమనించిన స్థానికులు క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో కుక్కునూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుక్కునూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల్లు అందుబాటులో లేకపోవడంతో చికిత్స నిమిత్తం రాజుల్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.

## సిర్సపల్లి డంపింగ్ యార్డు రద్దు చేయాలి, ఏప్రిల్ 3న హుజూరాబాద్ బంద్

**ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వెస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలి -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిక**

**20--30 కిలోమీటర్ల పరిధిలో గాలి, నీరు, పంటలు కాలుష్యం... క్యాన్సర్ వంటి వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన**

మన దునియా ప్రతినిధి,



బచ్చుల శ్రీకాంత్ , కమలాపూర్ హుజూరాబాద్ నియోజకవర్గంహుజూరాబాద్ సమీపంలోని సిర్సపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు, వెస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు కారణంగా పరిసర ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి పెద్ద ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే సుమారు 20 నుండి 30 కిలోమీటర్ల పరిధిలో విష వాయువులు వ్యాపించి గాలి, నీరు, ఆహారం తీవ్రంగా కలుషితమయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీని ప్రభావంతో ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అంతేకాకుండా ఈ కాలుష్యం ప్రభావం పశువులపై కూడా తీవ్రంగా పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆవులు, గేదెల పాలు, మేకలు, గొర్రెల మాంసం, అలాగే కూరగాయలు, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలు కాలుష్యానికి గురైతే ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే మనుషులతో పాటు పశు సంపద, వృక్ష సంపద కూడా నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్రాజెక్టు పెద్ద ముప్పుగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పంటలతో వర్ధిల్లుతున్న ఈ ప్రాంతంలో కాలుష్యం పెరిగితే ప్రజలు వలస వెళ్లే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.ప్రజాభిప్రాయం సేకరించకుండా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఎమ్మెల్యే విమర్శించారు. గత 10 రోజులుగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా నిరసన దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు.గురువారం ఉదయం డంపింగ్ యార్డు ఏర్పాటు చేయనున్న స్థలాన్ని స్వయంగా పరిశీలించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని తెలిపారు. ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీన హుజూరాబాద్ పట్టణ బంద్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ బంద్‌కు ప్రజలు, రైతులు, కార్మికులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు

# తెలంగాణ పంచాయతీ లకు జాతీయ కిరీటం!

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 01




తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ లకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచా యతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీకి గుడ్ గవర్నెన్స్" విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయ తీ "విమెన్ ఫ్రెండ్లీపంచాయతీ" విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించిందిగ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్ర త, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి.జాతీయ స్థాయిలో తెలం గాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పార దర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచా యతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# అభివృద్ధిలో కాజీపేట రూపురేఖలు మారుస్తాం: ఎమ్మెల్యే నాయిని





మన దునియా,కాజీపేట,ఏప్రిల్ 01

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలని సంకల్పంతో ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గత పాలనలో కాజీపేట తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కొత్త దిశగా సాగుతోందని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.99 రోజుల ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా, 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ రోడ్డులో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం శిలాఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసి పనులు వదిలేసిన ఉదాహరణలు ఉన్నాయని విమర్శించారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులకు ముగింపు పలికి, శంకుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయిస్తూ, కాజీపేట రూపురేఖలను పూర్తిగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.కాజీపేటలో వైద్య రంగంలో కూడా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టామని, ప్రజలు గత పాలనతో పోల్చి ప్రస్తుత ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవాలని సూచించారు. కొంతమంది నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్, బస్ స్టాండ్ వంటి అంశాలపై ఆందోళనలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజల మద్దతుతో కాజీపేటను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించగా, ప్రస్తుతం ప్రతి డివిజన్‌లో ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పాంచాలరాయ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద





మన దునియా,వరంగల్ జిల్లా/గీసుగొండ:ఏప్రిల్ 01

గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలోని శ్రీ పాంచాలరాయ స్వామి (శ్రీ కృష్ణ) బ్రహ్మోత్సవాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పాంచాలరాయ స్వామి దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఆలయానికి అవసరమైన సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.తరువాత గ్రామ ప్రజాప్రతినిధులు అతిథులను శాలువాతో సన్మానించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# "మౌన రోదన.. మూగబోయిన ఎర్రని చిరునామా"

**కాల గర్భంలో కలిసిపోతున్న ఉత్తరాల సాక్షి**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 01**

టెక్నాలజీ ప్రపంచాన్ని అరచేతిలోకి తెచ్చింది. క్షణాల్లో సందేశాలు సరిహద్దులు దాటుతున్నాయి. కానీ, ఈ వేగంలో మనం కొన్ని జ్ఞాపకాలను వెనక్కి నెట్టేశామా? ఒకప్పుడు ఊరి గుండె చప్పుడుగా నిలిచిన ఆ ఎర్రని పోస్ట్ బాక్స్.. నేడు ఒక చెట్టుకు కట్టబడి అనాథలా కనిపిస్తోంది. తన ఉనికిని చాటుకోవడానికి ఆరాటపడుతున్న ఆ పాత పోస్ట్ బాక్స్."ఇది కేవలం ఒక ఇనుప పెట్టె కాదు.. వేల వేల భావోద్వేగాల ప్రవాహం. ఒకప్పుడు ఈ ఎర్రని పెట్టె కనిపిస్తే చాలు.. ఏదో ఒక శుభవార్త వస్తుందని ప్రజల కళ్లు మెరిసేవి. దూరంగా ఉన్న కొడుకు క్షేమ సమాచారం కోసమో, సరిహద్దుల్లో ఉన్న సైనికుడి ప్రేమ లేఖ కోసమో ఈ పెట్టె ముందే పడిగాపులు కాచేవారు. కానీ ఇప్పుడు.. ఈ పెట్టె వైపు కన్నెత్తి చూసే నాథుడే లేడు.""నేను ఇప్పుడు నిలబడి ఉన్న ఈ ప్రదేశంలో ఒకప్పుడు సందడి ఉండేది. ఈ పోస్ట్ బాక్స్‌లో ఉత్తరం వేయడం అంటే.. ఒక నమ్మకాన్ని భద్రపరచడం. ప్రజలు తమ ఆనందాలను, కన్నీళ్లను, ఆఖరికి తమ కలలను కూడా ఈ చిన్న పెట్టెలో వేసి పంపేవారు. కానీ స్మార్ట్ ఫోన్ల యుగం వచ్చాక, 'ఇన్స్టంట్' మెసేజ్ ల హడావిడిలో ఈ పోస్ట్ బాక్స్ కాల గర్భంలో కలిసిపోతోంది. దీనిపై ఉన్న 'ఉత్తరములు' అనే పదం.. గతాన్ని గుర్తు చేస్తూ వెక్కిరిస్తున్నట్లుగా అనిపిస్తోంది.""మార్పు సహజమే.. కానీ మార్పు అంటే పాత జ్ఞాపకాలను మర్చిపోవడం కాదు.




సాంకేతికత పెరిగి మనకు సౌకర్యాలు పెరిగాయి కానీ, ఆ ఉత్తరం కోసం ఎదురుచూసే తపన, అది అందుకున్నప్పుడు కలిగే ఆ అనుభూతి ఇప్పుడు కనుమరుగయ్యాయి. ఒకప్పుడు గ్రామంలో అందరికీ 'ముఖ్యమైనది' అనిపించిన ఈ వస్తువు.. నేడు ఒక అదనపు భారంగా మారి, ఇలా చెట్టుకు కట్టబడి మౌనంగా రోదిస్తోంది.""ఈ దృశ్యం మనకు ఒక చేదు నిజాన్ని గుర్తు చేస్తోంది. అవసరం తీరిపోయాక వస్తువులైనా, విలువలైనా ఇలాగే మూలన పడతాయా? అన్న ప్రశ్నను మన ముందు ఉంచుతోంది. మరి ఈ మూగ రోదనను వినే తీరిక మన టెక్నాలజీ ప్రపంచానికి ఉందా?"కాలం మారుతుంది.. సాంకేతికత పాత వాటిని తుడిచేస్తుంది. కానీ జ్ఞాపకాలు మాత్రం అలాగే ఉండిపోతాయి. ఈ పోస్ట్ బాక్స్ మనకు చెబుతున్నది ఒక్కటే.. అభివృద్ధి వైపు పరుగెత్తడంలో తప్పు లేదు, కానీ మన మూలాలను, మన గత వైభవాన్ని ఇలా విస్మరించడం ఎంతవరకు సమంజసం?

# షాద్ నగర్ లో చికెన్ ప్రియులకు షాకింగ్ న్యూస్

**రిటైల్ చికెన్ సెంటర్లకు ఇచ్చే మార్జిన్ పెంచాలని డిమాండ్**

**షాద్ నగర్ నియోజకవర్గంలో 400కు పైగా చికెన్ వ్యాపార సంస్థలు బంద్**

**మార్జిన్ పెంపుపై పౌల్ట్రీ కంపెనీలు స్పందించే వరకు తమ పోరాటం**

**షాద్ నగర్ చికెన్ సంస్థల వ్యాపారి జమాల్పూర్ చందూలాల్..**

**మన దునియా,షాద్ నగర్:ఏప్రిల్ 01**

రిటైల్ చికెన్ సెంటర్లకు ఇచ్చే మార్జిన్ పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్. దీనిలో భాగంగా ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేస్తున్నట్లు వెల్లడించింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో దాదాపు 400కు పైగా చికెన్ వ్యాపారస్తులు పనిచేస్తున్నారు. దాదాపు 1000 కుటుంబాలు ఈ చికెన్ వ్యాపారం పై ఆధారపడి ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రం షాద్ నగర్ పట్టణంలోని 80 కి పైగా చికెన్ షాపులు ఉన్నాయంటే అతిశయోక్తి కాక తప్పదు. కొందరు మటన్ చికెన్ రెండు వ్యాపారాలు కలిసి చేస్తుండగా వేరువేరుగా చికెన్ షాపులు మాత్రం 80 కి పైగా నడుస్తున్నాయి. ఇక నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది కుటుంబాలు ఈ చికెన్ వ్యాపారంపై జీవిస్తున్నాయి. ప్రతి గ్రామంలో ఒకటి లేదా రెండు చికెన్ షాపులు ఉన్నాయని వ్యాపారస్తులు తెలుపుతున్నారు. పౌల్ట్రీ కంపెనీలు తమకు ఇచ్చే మార్జిన్ తగ్గించడంతో వ్యాపారులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని, ఈ మార్జిన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు చికెన్ వ్యాపారం నిర్వహిస్తున్న షాపు యజమాని "జమాల్పూర్ చందూలాల్" మీడియా అడిగిన ప్రశ్నలకు పలు సమాధానాలు చెప్పారు.

చికెన్ షాపుల నిర్వహణ భారం – జమాల్పూర్ చందు

చికెన్ షాపుల నిర్వహణ భారంగా మారిందని, తమకు వచ్చే మార్జిన్ అస్సలు సరిపోవడం లేదని

చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు షాద్ నగర్ లో ఆవేదన వ్యక్తం చేస్తున్నానన్నారు. గతంలో కిలో చికెన్‌పై 30 నుంచి 35 రూపాయల వరకు లాభం మిగిలేదనీ కానీ ప్రస్తుతం పెరిగిన ధరల వల్ల అన్ని ఖర్చులు పోను 5 నుండి 6 రూపాయలు మాత్రమే మిగులుతోందని వారు వాపోతున్నారు. షాపుల అద్దెలు, కరెంట్ బిల్లులు, పనివారి జీతాలు, మున్సిపాలిటీ నీటి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. లాభాలన్నీ పెద్ద పౌల్ట్రీ కంపెనీలకే వెళ్తున్నాయని, రిటైల్ వ్యాపారులను ఆదుకోవడానికి మార్జిన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు. సాధారణంగా ఉదాహరణకు ఒక కిలో బతికున్న కోడి ధర 120 రూపాయలు అనుకుంటే.. దానిని కట్ చేసిన తర్వాత వచ్చే మాంసం సుమారు 750 గ్రాములు మాత్రమే ఉంటుంది. దీనివల్ల కిలో చికెన్ ధర అప్పటికప్పుడే 160 రూపాయలకు చేరుతుంది. దీనిని కస్టమర్‌కు 200 రూపాయలకు అమ్మినప్పుడు 40 రూపాయల లాభం




కనిపిస్తుంది. కానీ, ఇందులో.. షాపు రెంట్, కరెంట్ బిల్లు, కూలీల జీతాలు, వేస్టేజ్, అమ్ముడుపోని స్టాక్.. వంటివి తీసేస్తే తమకు మిగిలేది చాలా తక్కువ అని షాపు ఓనర్ జమాల్పూర్ చందు చెబుతున్నారు. మరోవైపు పౌల్ట్రీ కంపెనీలు తమ ఫీడ్, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరిగాయని చెబుతున్నాయి. గతంలో కేజీకి 15 రూపాయల నుంచి 20 రూపాయలుగా ఉన్న మార్జిన్‌ను ప్రస్తుతం 8 నుంచి 10 రూపాయలకి తగ్గించటంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న ధరను భట్టే తాము హోటళ్లకు, బల్క్‌గా చికెన్ తీసుకునేవారితో అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు తెలుపుతున్నారు. సడెన్‌గా ధరలు తగ్గిస్తే తమకు నష్టం ఉంటుందని చెప్పారు. గతంలో ఇచ్చిన విధంగా పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ ఇవ్వాలని కోరుతున్నారు.

**న్యాయం చేయాల్సిందే..**

తమ న్యాయమైన డిమాండ్లను పౌల్ట్రీ కంపెనీలు పరిష్కరించాలని కోరుతూ షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ నిరసన, బంద్ చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న చికెన్ షాపుల యజమానులందరూ ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మార్జిన్ పెంపుపై పౌల్ట్రీ కంపెనీలు స్పందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, చికెన్ దుకాణాలు మూసివేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే అసోసియేషన్ నిర్ణయాన్ని కాదని షాపులు తెరిచే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా తెలంగాణ చికెన్ షాప్స్ అసోసియేషన్ స్పష్టం చేసిందనీ పేర్కొన్నారు. చికెన్ దుకాణాల బంద్‌కు వినియోగదారులు కూడా సహకరించాలని కోరుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 50 వేల రిటైల్ చికెన్ సెంటర్లున్నాయనీ, రిటైల్ దుకాణాల నుంచి పెద్ద మార్కెట్ యూనిట్ల వరకు ఈ వ్యాపారం విస్తరించిందనీ ఈ బిజినెస్పై ఆధారపడి లక్షల మంది బతుకుతున్నారనీ అలాంటి చికెన్ షాపులు మూతపడితే పరిస్థితులు దారుణంగా మారే అవకాశం ఉందనీ జమాల్పూర్ చందు తెలిపారు..

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా



అవసరం.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి

**ఉత్సవాల కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి ములుగు జిల్లాలో**

**బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డిమాండ్**

**ములుగు ఏప్రిల్ 01: మన దునియా న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించు మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలి బుర్రి సతీష్ మాదిగ తమదైన సరియైన స్పష్టం చేయడం జరిగింది. ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారికి ములుగు జిల్లాలో ఉండబడిన అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పనిచేస్తున్న దళిత సంఘాలకు ప్రజాసంఘాలకు ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న దళిత విద్యార్థి మహిళా సంఘాలకు తక్షణమే పిలిపించి గౌరవ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఉత్సవాల కమిటీ ఎన్నుకోవాలి బుర్రి సతీష్ మాదిగ డిమాండ్ చేయడం జరిగింది. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాలను ములుగు జిల్లాలో ఏ గత మూడు సంవత్సరాలుగా అధికారులకు విజ్ఞప్తి చేసిన మొక్కుబడిగా చేస్తున్నారు కనుక ఈ ఉత్సవ మహోత్సవ ఈ సంవత్సరం అయినా ఘనంగా నివసించిన రోజు లేదు కనుక ఈ సంవత్సరం ఉత్సవాల సందర్భంగానైనా మహనీయుల త్యాగాలను కొనియాడుతూ కళారూపాలకు సంబంధించిన ప్రోగ్రాం పెట్టి బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను నాటక రూపంలో ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ కు ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారికి విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలలో ఈ ఉత్సవ కార్యక్రమాలు దళిత సంఘాలకు కార్యక్రమాలు బాధ్యతలు అప్పగించి చాలా ఘనంగా నిర్వహించు తారు కానీ ములుగు జిల్లాలో మొక్కుబడిగానే జరుగుతున్నవి బాబు జగ్జీవన్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాలు కనుక ఇక్కడ నుండైనా షెడ్యూల్ కులాల అధికారి ములుగు జిల్లా కలెక్టర్ అధికారి ఏజెన్సీలో ఉండబడిన ములుగు జిల్లా తెలంగాణలో ప్రథమ స్థానంలో ఉత్సవాలు జరిపించాలని ఈ అధికారులకు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి విజ్ఞప్తితో కూడుకున్న డిమాండ్ చేయడం జరిగింది. ములుగు ఎమ్మెల్యే తెలంగాణ మంత్రివర్యులు దానసరి అనసూయ శీతక్క తక్షణమే మహనీయుల ఉత్సవాలు ఘనంగా నివసించడం కోసం ములుగు జిల్లాలో ఉండబడిన దళిత ఆదివాసి సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దళిత గిరిజన సంఘాలకే ఉత్సవాల కమిటీ బాధ్యతలు అప్పగించాలని గౌరవ మంత్రివర్యులు సీతక్కకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ

## వాజేడు మండల పర్యటనలు లో తెల్లం వెంకటరావు ఎమ్మెల్యే

**మన దునియా, వాజేడు:మార్చి 1**




భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు వాజేడు మండలకేంద్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రణాళికలో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు వాజెడు మండల కేంద్రంలో గ్రామసభలో పాల్గొని మరియు ఇందిరమ్మ నూతన గృహప్రవేశాలకు హాజరు కావడం జరుగుతుంది కావున వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్య కార్యకర్తలు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నారు

## వరంగల్ వ్యవసాయ మిర్చి మార్కెట్ మూడు రోజులు బంద్

**మన దునియా, వాజేడు: మార్చి 1**



వరంగల్ వ్యవసాయ మార్కెట్ మూడు రోజులు బంద్ కావడంతో రైతులు వారి కల్లాల్లోని కాయలు జాగ్రత్తగా తాటికొమ్ములు కప్పుకొని తొక్కిన బస్తాలను నీడకు పెట్టుకొని మూడు రోజుల తర్వాత మార్కెట్కు తీసుకొని రాగలరు అని వ్యవసాయ మార్కెట్ కమిటీ తెలుపుతున్నారు కావున రైతులందరూ శుక్రవారం ప్రభుత్వ సెలవు శనివారం వారాంతపు సెలవు ఆదివారం వారాంతపు సెలవు కావడంతో వరుసగా మూడు రోజులు సెలవు ప్రకటించడం జరిగినది తిరిగి: 06:04:2026 నా మార్కెట్ ఉండబోతుందని మార్కెట్ కమిటీ తెలియజేయడం జరిగింది

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము. ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది. వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# అధిక ఫీజుల దోపిడిపై స్పందిస్తూ రంగంలోకి దిగిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న





**మన దునియా,ఉప్పల్:ఏప్రిల్ 01**

ఉప్పల్ పరిధిలోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. అడ్మిషన్ సమయంలో ప్రతి సంవత్సరం కేవలం 5 శాతం వరకు మాత్రమే ఫీజులు పెంచుతామని హామీ ఇచ్చిన పాఠశాల యాజమాన్యం, ప్రస్తుతం 25 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గత కొద్ది రోజులుగా పాఠశాల ఎదుట తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నారు. బాధిత తల్లిదండ్రులు ఎమ్మెల్సీ మల్లన్న సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి పాఠశాలకు వెళ్లి యాజమాన్యంతో ప్రత్యక్షంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, నియంత్రణ లేకుండా ఫీజులు పెంచడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపడం తగదని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు సామాజిక బాధ్యతను గుర్తించి వ్యవహరించాలని సూచించారు. అడ్డగోలుగా ఫీజులు పెంచి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నిస్తే సహించబోమని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. వెంటనే సమస్యను పరిష్కరించి, న్యాయమైన ఫీజు విధానం అమలు చేయాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. తల్లిదండ్రుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు తాను అండగా నిలుస్తానని ఎమ్మెల్సీ మల్లన్న హామీ ఇచ్చారు.

# భీంపల్లి లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం









**కోలాట నృత్యాల సందడి మధ్య ఘనంగా స్వామివారి రథోత్సవం -- మహిళలే రథాన్ని లాగి భక్తి వైభవం చాటిన అరుదైన దృశ్యం**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్**

భక్తి, భవ్యం, సంస్కృతి కలిసిన అద్భుత దృశ్యంగా భీంపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా భక్తి పరవశంతో కళకళలాడుతూ, శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోతుండగా స్వామివారి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సీతారాముల కళ్యాణం అనంతరం స్వామివారి కళ్యాణ రథం ఘనంగా ఊరేగింపుగా బయలుదేరింది. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ రథోత్సవం భక్తులను అలరించింది. రథం ముందుగా భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో ఊరంతా మార్మోగించగా, గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు, యువతులు సంప్రదాయ దుస్తులతో కోలాట నృత్యాలు ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. కోలాటల నాదం, భక్తి గీతాల మధ్య సాగిన ఈ నృత్యాలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. కోలాట నృత్యాల కోలాహలం మధ్య స్వామివారి రథోత్సవం మరింత ఉత్సాహంగా కొనసాగింది. మరో విశేషం ఏమిటంటే స్వామివారి రథాన్ని మహిళా మణులు స్వయంగా లాగడం. భక్తి భావంతో ముందుకు వచ్చిన మహిళలు రథాన్ని లాగుతూ స్వామివారి సేవలో పాల్గొనడం అక్కడి భక్తులను ఎంతో ఆకట్టుకుంది. మహిళల ఉత్సాహం, భక్తి చూసిన వారందరినీ హర్షింపజేసింది. దేవస్థాన కమిటీ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంగా పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం “శ్రీరామ” నామస్మరణతో మార్మోగిపోగా భక్తుల సందడి అంబరానంటింది. గ్రామం మొత్తం ఒక్కటై నిర్వహించిన ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భీంపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకను చూసిన భక్తులు “ఇలాంటి కళ్యాణ మహోత్సవం చూడటం అదృష్టం” అని అభిప్రాయపడ్డారు. భీంపల్లి గ్రామంలో జరిగిన ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిజంగా చూడచక్కని దృశ్యంగా, భక్తి వైభవాన్ని చాటే గొప్ప వేడుకగా నిలిచింది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# రిజ్వీ అద్భుత పోరాటం... లక్నో చేతుల్లోంచి గెలుపును లాగేసుకున్న ఢిల్లీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. బుధవారం నాడు లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. కేవలం 26 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచిన ఢిల్లీని, యువ బ్యాటర్ సమీర్ రిజ్వీ (47 బంతుల్లో 70 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తన అసాధారణ ఇన్నింగ్స్‌తో గెలిపించాడు. ట్రిస్టన్ స్టబ్స్ (32 బంతుల్లో 39 నాటౌట్) అతనికి అండగా నిలిచాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు అజేయంగా 119 పరుగులు జోడించి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు.లక్నోలోని ఏకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 141 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో అబ్దుల్ సమద్ (36), మిచెల్ మార్ష్ (35) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో లుంగి ఎంగిడి, టి. నటరాజన్ చెరో మూడు వికెట్లతో లక్నో పతనాన్ని శాసించగా, కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 142 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో లభించలేదు. కేఎల్ రాహుల్ (0), నితీశ్ రాణా (15), పతుమ్ నిస్సంక (1), కెప్టెన్ అక్షర్ పటేల్ (0) స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరడంతో ఢిల్లీ 4.3 ఓవర్లలో 26 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో క్రీజులో కలిసిన సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్ అద్భుతమైన పోరాటపటిమ కనబరిచారు. లక్నో బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ముఖ్యంగా రిజ్వీ తన క్లాస్ షాట్లతో అలరించి, ఒత్తిడిలోనూ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరి అద్భుత భాగస్వామ్యంతో ఢిల్లీ మరో వికెట్ నష్టపోకుండా 17.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

# వణికించిన ఢిల్లీ బౌలర్లు... కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ (లా+) జట్టు పేలవ బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశపరిచింది. ఢిల్లీ క్యాపిటల్స్ (ఐజ) బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లు కూడా ఆడలేకపోయింది. 18.4 ఓవర్లలో 141 పరుగులకే ఆలౌట్ అయింది. లక్నో బ్యాటర్లలో అబ్దుల్ సమద్ (36) మినహా మిగతా వారెవరూ రాణించలేకపోయారు. ఢిల్లీ బౌలర్లలో లుంగి ఎంగిడి, టి. నటరాజన్ చెరో మూడు వికెట్లతో లక్నో పతనాన్ని శాసించారు.లక్నోలోని ఏకనా స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తన నిర్ణయం సరైనదేనని ఢిల్లీ బౌలర్లు ఆరంభం నుంచే నిరూపించారు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే రిషబ్ పంత్ (7) అనవసర పరుగుకు యత్నించి రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఎయిడెన్ మార్క్రమ్ (11) ఒక సిక్స్, ఫోర్‌తో దూకుడుగా కనిపించినా, అక్షర్ పటేల్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ వెంటనే ఆయుష్ బదోని (0) డకౌట్ కావడంతో లక్నో 49 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులో ఉన్న మిచెల్ మార్ష్ (35), నికోలస్ పూరన్ (8) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే, పూరన్‌ను ఎంగిడి బౌల్డ్ చేయగా, దూకుడుగా ఆడుతున్న మార్ష్‌ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ పంపాడు. దీంతో లక్నో 71 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన అబ్దుల్ సమద్ (25 బంతుల్లో 36; 3 ఫోర్లు, 1 సిక్స్) ఒంటరి పోరాటం చేశాడు. ముకుల్ చౌదరి (14), షాబాజ్ అహ్మద్ (15 నాటౌట్)తో కలిసి జట్టు స్కోరును 140 మార్కు దాటించాడు. అయితే, చివరి ఓవర్లలో నటరాజన్, ఎంగిడి వరుసగా వికెట్లు తీయడంతో లక్నో ఇన్నింగ్స్ 141 పరుగుల వద్ద ముగిసింది. ఢిల్లీ బౌలర్లలో ఎంగిడి (3/27), నటరాజన్ (3/29) అద్భుతంగా రాణించగా, కుల్దీప్ యాదవ్ రెండు, అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టారు.



# ఐపీఎల్ 2026: కొత్త ఉత్సాహంతో బరిలోకి లక్నో.. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో ఐదో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ కీలక పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో లక్నో జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది. టాస్ గెలిచిన అనంతరం ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. “మేము మొదట బౌలింగ్ చేస్తాం. ఇది ఈ సీజన్‌లో మొదటి మ్యాచ్, పిచ్ కూడా కొత్తగా ఉంది. ఎర్రమట్టి వికెట్ కావడంతో మొదటి ఆరు ఓవర్లలో బౌలర్లకు సహకారం లభించవచ్చు. ఈ మైదానంలో మొదట బ్యాటింగ్ చేసిన జట్లే ఎక్కువగా గెలిచాయని గణాంకాలు చెబుతున్నా, తొలి మ్యాచ్ కావడంతో మేము బౌలింగ్ ఎంచుకున్నాం” అని తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు.లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ.. “ఈ వికెట్‌పై టాస్ గెలవడం, ఓడిపోవడం పెద్ద తేడా చూపదని నేను భావిస్తున్నాను. ఈసారి మేము పూర్తిగా కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగుతున్నాం. మా జెర్సీ రంగు, లోగో, ఆలోచనా విధానం కూడా మార్చుకున్నాం. గత సీజన్‌లో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకొని, సానుకూల దృక్పథంతో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం. నేను చాలా బాగున్నాను, మ్యాచ్ కోసం సిద్ధంగా ఉన్నాను” అని ధీమా వ్యక్తం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్: కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), పాతుమ్ నిస్సంక, నితీశ్ రాణా, అక్షర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, విప్రాజ్ నిగమ్, లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, టి. నటరాజన్, ముఖేష్ కుమార్.ఇంపాక్ట్ సబ్స్: అశు తోష్ శర్మ, అకిబ్ నబీ, సమీర్ రిజ్వీ, దుష్మంత చమీర, కరుణ్ నాయర్.లక్నో సూపర్ జెయింట్స్: రిషభ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), ఐడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, ఆయుష్ బదోని, అబ్దుల్ సమద్, ముకుల్ చౌదరి, మొహ్సిన్ ఖాన్, మహ్మద్ షమీ, అన్రిచ్ నోర్జే, ప్రిన్స్ యాదవ్.ఇంపాక్ట్ సబ్స్: దిగ్వేశ్ రాఠీ, అవేష్ ఖాన్, హిమ్మత్ సింగ్, షాబాజ్ అహ్మద్, అక్షత్ రఘువంశీ.

# ఐపీఎల్‌లో డబ్బులు రావు.. అందుకే ఆడట్లేదు: ఆడమ్ జంపా

ప్రపంచంలోని అత్యుత్తమ వైట్ బాల్ స్పిన్నర్లలో ఒకడైన ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా, ఐపీఎల్ 2026 వేలానికి దూరంగా ఉండటంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన నైపుణ్యానికి ఐపీఎల్‌లో సరైన విలువ, డబ్బు లభించడం లేదని, అందుకే ఈ లీగ్‌లో ఆడటం లేదని స్పష్టం చేశాడు. ప్రస్తుతం జంపా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్నాడు.ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ జంపా తన అసంతృప్తిని బయటపెట్టాడు. “ఈ ఏడాది నేను ఐపీఎల్ నుంచి తప్పుకున్నాను. నిజం చెప్పాలంటే, నా లాంటి నైపుణ్యం ఉన్న ఆటగాడికి ఐపీఎల్‌లో ఇతర నైపుణ్యాలు ఉన్నవారికి లభించేంత డబ్బు రాదు. ఐపీఎల్ కోసం చాలా సమయం కేటాయించాల్సి ఉంటుంది. కానీ, అందుకు తగిన ప్రతిఫలం లేనప్పుడు అంత సమయం వెచ్చించడం సరైన నిర్ణయం అని నాకు అనిపించలేదు” అని జంపా వివరించాడు.గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జంపాను విడుదల చేయగా, అతను ఈసారి వేలం కోసం తన పేరును నమోదు చేసుకోలేదు. 2016లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌తో అరంగేట్రం చేసిన అతను, ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్లకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 22 ఐపీఎల్ మ్యాచ్‌లలో 8.37 ఎకానమీ రేటుతో 31 వికెట్లు పడగొట్టాడు. అయితే, ఏ సీజన్‌లోనూ ఆరు కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోయాడు.పీఎస్ఎల్‌లో ఆడాలన్నది చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయమని జంపా తెలిపాడు. మొదట విశ్రాంతి తీసుకోవాలని భావించినా, నెల రోజుల క్రితం పీఎస్ఎల్ నుంచి అవకాశం రావడంతో వెంటనే అంగీకరించానని చెప్పాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం తుది జట్టులో నలుగురు విదేశీ ఆటగాళ్లకే అవకాశం ఉంటుంది. దీంతో ఫ్రాంచైజీలు ఎక్కువగా పవర్ హిట్టర్లు, ఆల్-రౌండర్లు, ఫాస్ట్ బౌలర్ల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తాయి. స్పిన్నర్ల విషయంలో భారత్‌లో నాణ్యమైన స్థానిక ఆటగాళ్లు అందుబాటులో ఉండటంతో విదేశీ స్పిన్నర్లకు పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. జంపా వ్యాఖ్యలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం



## నాకు వయసుతో పాటే బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది: రాజశేఖర్

సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా నటిస్తున్న 'బైకర్' సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు. బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిందన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు. కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.

## హీరోలకు డ్రగ్స్ టెస్టులు.. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మంచు విష్ణు కౌంటర్

రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ అంశంపై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, సినీ నటుడు మంచు విష్ణు మధ్య మాటల యుద్ధం మొదలైంది. సినిమా హీరోలు ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు విష్ణు తనదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో, రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... జడ్చర్లలో డ్రగ్స్ నియంత్రణపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. డ్రగ్స్ అనగానే సినిమా ఇండస్ట్రీ పేరు వినిపిస్తోందని, ప్రజల్లోనూ అదే అభిప్రాయం ఉందని ఆయన అన్నారు. సమాజంలో హీరోలకు ఉండే క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని, వారు అభిమానులకు ఆదర్శంగా నిలవాలని హితవు పలికారు. ఇందులో భాగంగా హీరోలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని సూచించారు. అలా చేస్తే వారి అభిమానులు కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉంటారని, సమాజంలో మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ వాడకాన్ని గుర్తించే పరీక్షల గురించి కూడా ఆయన స్పష్టతనిచ్చారు. మూత్ర పరీక్ష (యూరిన్ టెస్ట్) ద్వారా కేవలం 14 రోజుల వరకే తెలుస్తుందని, అదే వెంట్రుకల (హెయిర్) టెస్టుతో అయితే 90 రోజుల వరకు డ్రగ్స్ వాడకం బయటపడుతుందని ఆయన వివరించారు. అందుకే హీరోలకు హెయిర్ టెస్ట్ తప్పనిసరి చేయాలని, ఆ టెస్టులు చేయించుకుంటేనే వారి సినిమాలను విడుదల చేయాలని, ఇలా చేస్తే డ్రగ్స్ ఎందుకు కంట్రోల్ కావని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు నెటిజన్లు ఆయన సూచనను సమర్థిస్తూ, హీరోలు ఆదర్శంగా నిలవడంలో తప్పులేదని అంటుండగా, మరికొందరు విమర్శిస్తున్నారు. రాజకీయ నాయకులపై కూడా ఆరు నెలలకోసారి ఐటీ దాడులు చేసి, వారి ఆస్తులను బహిర్గతం చేస్తే ప్రజలు నమ్ముతారని ఒక నెటిజన్ చురక అంటించారు. ఈ వివాదంపై సినీ నటుడు, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఎక్స్ వేదికగా స్పందించారు. "ఇది చాలా మంచి సూచన" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తూనే, ఎమ్మెల్యేకు కౌంటర్ ఇచ్చారు. "ఎన్నికల్లో నామినేషన్ వేసే ముందు రాజకీయ నాయకులు ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలో నేను ఆలోచిస్తున్నాను. ప్రజా ప్రతినిధులు కూడా పారదర్శకంగా ఉంటే ఓటర్లు సంతోషిస్తారని నేను భావిస్తున్నాను" అని విష్ణు తన పోస్టులో పేర్కొన్నారు. దీంతో ఈ వివాదం హీరోలు వర్సెస్ రాజకీయ నాయకులుగా మారింది.








# ముంబై బంగ్లాను లీజుకిచ్చిన సారా.. ఐదేళ్లకు రూ. 4 కోట్లకు పైగా డీల్

బాలీవుడ్ యువ నటి సారా అలీ ఖాన్ ముంబైలోని తన ఆస్తిని లీజుకు ఇచ్చి భారీ ఆదాయం పొందనున్న సెలబ్రిటీల జాబితాలో చేరారు. అంధేరీ వెస్ట్‌లోని తన బంగ్లాను ఐదేళ్ల కాలానికి గాను రూ. 4.14 కోట్లకు ఒక ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇచ్చారు. ప్రోడిజీ మాంటిస్సోరి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఈ ప్రాంగణాన్ని పాఠశాల కార్యకలాపాల కోసం ఉపయోగించుకోనుంది. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం, ఈ ఒప్పందం వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. లీజు కాలం మే 1, 2026 నుంచి ప్రారంభమవుతుంది. మొదటి రెండేళ్ల పాటు నెలవారీ అద్దె రూ. 6.5 లక్షలుగా నిర్ణయించారు. మూడో ఏడాది నుంచి అద్దెపై 5 శాతం పెరుగుదల ఉంటుంది. దీని ప్రకారం, మూడో సంవత్సరంలో అద్దె రూ. 6.82 లక్షలకు, ఐదో సంవత్సరానికి రూ. 7.52 లక్షలకు చేరుకుంటుంది. ఈ ఒప్పందంలో భాగంగా అద్దెకు తీసుకున్న సంస్థ రూ. 20 లక్షల సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లించింది. ముంబైలోని ఓల్డ్ లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లో ఉన్న ఈ బంగ్లా సుమారు 4,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఈ ఒప్పందంలో 36 నెలల లాక్-ఇన్ పీరియడ్ కూడా ఉంది. ఇటీవలి కాలంలో బాలీవుడ్ ప్రముఖులు తమ కమర్షియల్ ప్రాపర్టీలను లీజుకు ఇవ్వడం లేదా కొనుగోలు చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. కొన్ని రోజుల క్రితం మాధురీ దీక్షిత్, రాకేష్ రోషన్ కూడా తమ ఆస్తులను లీజుకు ఇవ్వగా, నటుడు బాబీ డియోల్ రూ. 15 కోట్లతో ఆఫీస్ స్పేస్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com